

బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 30వ డివిజన్ మల్లయ్య గుంట ప్రాంతంలోని కేంద్రీయ విద్యాలయం ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న కల్వర్టు బ్రిడ్జి నిర్మాణ పనులు (ప్రారంభించాలంటూ స్థానిక సిపిఎం, డివైఎఫ్ఐ, మహిళా సంఘ (ఐద్వా) కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం శాఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడాది తుపాన్ తుపాన్ వరదలు కారణంగా మల్లయ్య గుంట కల్వర్టు కొట్టుకు పోయిందన్నారు. అప్పటి నుంచి రాకపోకలకు వాహన దారులకు ఇబ్బందిగా ఉందన్నారు. వర్షాలు కారణంగా అటవీ ప్రాంతంలోని వర్షపు నీరు వరద ప్రవాహం ఈ కల్వర్టుకుండా ప్రవహిస్తా యన్నారు. ఈ కల్వర్టు ధ్వంసం కావడంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు.ఐద్వా నాయకులు రాజేశ్వరమ్మ ఇంద్రజ తిరుపతమ్మ కుమారి గంగమ్మ అంజమ్మ డివైఎఫ్ఐ కార్యకర్తలు పెంచలయ్య సురేష్ దయాకర్ చందు చరణ్ తదితరులు పాల్గొన్నారు

నిరసన తెలుపుతున్న దృశ్యం

'సోమశిల' జర భద్రమేనా..!

- ఆప్రాన్ నిర్మాణం అస్తవ్యస్తం
- స్పందించకుంటే పెను ప్రమాదం
- తక్షణ అవసరం రూ 98.5 కోట్లు
- నేడు సిఎం చంద్రబాబు రాక

సోమశిల ప్రాజెక్టు భద్రత ప్రమాదంలో పడింది. ఆప్రాన్ నిర్మాణం, ప్రాజెక్టు మరమ్మతులకు కనీసం నిధులు ఇవ్వకపోవడంతో ప్రాజెక్టు ఉనికికే ప్రమాదం ఏర్పడింది. కేంద్ర నిపుణుల కమిటీ ప్రాజెక్టును సందర్శించి ఇప్పటికే పలు సూచనలు చేసింది. అది ఎప్పుడో బుట్టదాఖలు చేశారు. ప్రాజెక్టుకు సంబంధించి అప్రాన్ దెబ్బతిని మరింత శిథలమైంది. రూ 98 కోట్లు విలువైప పనులు కొంత చేసి పక్కన పెట్టేశారు. ప్రస్తుతం అప్రాన్ కోసం రూ 80 కోట్లు, గేట్లు నిర్వాహణ కోసం రూ 2.5 కోట్లు, కండలేరు కరకట్టల కోసం రూ 16 కోట్లు అవసరముందని అధికారులు చెబుతున్నారు. ఇటీవల ఇరిగేషన్‌శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లాకు వచ్చిన నిధుల కోసం హామీ ఇచ్చారు. రానున్న వర్షాలు, వరదలలోపు ఈ పనులు చేయాల్సిన అవసరముంది. ఇందుకోసం ప్రభుత్వం యుద్ధ పాతిపదికన నిధులు ఇవ్వాల్సి ఉంది. నేడు ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు సోమశిల ప్రాజెక్టును సందర్శించనున్నారు. ఆయన ఓకే చెబితే నిధులు వచ్చి సోమశిల భద్రమౌతొందని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సోమశిల, కండలేరు ప్రాజెక్టులు జిల్లాకు వరం. జిల్లా రైతాంతం సాగునీటి , ప్రజల తాగునీటి సమస్యలు తీరుతున్నాయి. ప్రస్తుతం సోమశిల 78 టిఎంసిల సామర్థ్యంతో ఉంది. భారీగా వర్షాలు వచ్చినప్పుడు అన్ని గేట్లు తీసి పెన్నాకు నీరు విడుదల చేస్తున్నారు. సోమశిలకు 12 గేట్లు ఉన్నాయి. ఇటీవల భారీగాను పెన్నాకు నీరు వస్తుంది. 2022లో ఏకంగా ఐదు లక్షల క్యూసెక్కులు నీరు సోమశిల నుంచి కిందకు విడుదల చేశారు. ఈ సమయంలో ప్రాజెక్టుకు ముందుభాగంలో ఆప్రాన్ ఎంతో కీలకం. నీటి వేగాన్ని తట్టుకొని ఇసుక కోతకు గురికాకుండా చూడాల్సి ఉంది. ఇటీవల అప్రాన్ పూర్తిగా దెబ్బతింది. గత ప్రభుత్వంలో రూ 98 కోట్లతో అప్రాన్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది. సుమారు రూ 22 కోట్లు విలువైన పనులు చేశారు. బిల్లులు సకాలంలో చెల్లిం చకపోవడంతో కాంట్రాక్టరు పనులు సగంలోనే నిలిపేసి వెళ్లిపోయారు. ప్రాజెక్టు బలంగా ఉండాలంటే కీలకమైనది అప్రాన్, డ్యామ్ ముందు భాగాన బలంగా నిర్మాణం చేస్తారు. ఇనుము, కాంక్రీటుతో నిర్మాణం చేస్తారు. గేట్లు ద్వారా నీరు కిందకు వదిలినప్పుడు ఇసుక, మట్టి కొట్టుకుపోకుండా అప్రాన్ నిర్మాణం నిలుపుదల చేస్తుంది. ఇప్పుడు తీవ్రంగా దెబ్బతింది. దీనిని పూర్తిగా నిర్మాణం చేయకపోతే ప్రాజెక్టు ఉనికే ప్రమాదం. గతనెల 13న రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సోమశిల, కండలేరు ప్రాజెక్టులకు సందర్శించారు. ప్రమాదాన్ని గుర్తించి వెంటనే పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అందుకోసం అవసరమైన నిధులు సిఎంతో మాట్లాడి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆప్రాన్ నిర్మాణానికి రూ 80 కోట్లు అవసరం ఉంటుందని చెప్పారు. సోమశిలకు 12 గేట్లు ఉన్నాయి. వీటికి నిత్యం గ్రీస్ పూయడంతోపాటు, మరమ త్తులు చేయాల్సి ఉంటుంది. ఐదేళ్లపాటు ఒక్క రూపాయి గేట్లు మరమత్తుల కోసం ఇవ్వలేదని అదికారులు తెలిపారు. అనేక చోట్ల గేట్లు తుప్పుపట్టిపోవడం, ఇనుప వైరు దెబ్బతినడం చూశారు. పరిస్థితి ఇలాగే ఉంటే, భారీ వర్షలు, వరదలు వస్తే ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోతాయని హెచ్చరిం చారు. తక్షణం ఇందుకోసం రూ 2.5 కోట్లు అవసరమని అధి కారులు తెలిపారు. అందుకోసం మంత్రి సానుకూలత తెలిపారు. కండలేరు ప్రాజెక్టు కట్టలు బలహీనంగా ఉండడం గ్రహించారు దీని కోసం రూ 16 కోట్లు అంచనా వేసిన అధికారులు ఆయన హామీ ఇచ్చారు. జిల్లాకు తనమానిక సోమశిల, కండలేరు ప్రాజెక్టులు వీటిని రక్షించుకోకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఇటీవల తుండభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోవడంతో జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వెంటనే సోమశిల, కండలేరు ప్రాజెక్టులకు అవసరమైన నిధులు మంజూరుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు సిఎం చంద్రబాబు రాక ..!



సోమశిల ప్రాజెక్టును సందర్శిచడానికి నేడు ముఖ్యమంత్రి ఎన్. చంద్రబా బునాయుడు సోమశిలకు రానున్నారు. శ్రీసిటికి వచ్చే ఆయన మధ్యాహ్నం నుండి ప్రాజెక్టును చూడనున్నారు. ఇప్పటికే ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామా నాయుడు సిఎం దృష్టికి ప్రాజెక్టు పరిస్థితులు తీసుకెళ్లారు. ఆయన నేరుగా పరిశీలించడానికి వస్తుండడంతో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కలెక్టర్ ఒ. అనంద్, ఎస్పి కృష్ణకాంత్ ఆదివారం సోమశిల వెళ్లి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సిఎం స్పందించి ప్రాజెక్టును కాపాడానికి వెంటనే నిధులు మంజూరు చేస్తారని జిల్లా ప్రజలు, రైతులు ఆశపడుతున్నారు. ఏం చేస్తారో చూడాలి.

బలమైన కార్మిక సంఘం 'సిఐటియు'

- కార్మికవర్గం సమస్యల పరిష్కారానికి విస్తృత పోరాటాలు
- జాతీయ అధ్యక్షురాలు కె. హేమలత
- ముగిసిన కౌన్సిల్ సమావేశాలు

ప్రజాశక్తి-నెల్లూరు : కార్మిక, కర్షక సమస్యలు పరిష్కరించడంలో అలుపెరుగని పోరాటాలు చేస్తూ 'సిఐటియు' కార్మికవర్గంలో బలమైన శక్తిగా గుర్తింపు పొందిందని, ఆ గుర్తింపును మరింతగా పటి ష్టపరిచేం దుకు కార్యకర్తలు, నాయకులు తమ శక్తి మేరకు కృషి చేయాలని సిఐటియు జాతీయ అధ్యక్షులురాలు హేమలత పిలుపు నిచ్చారు. నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఆదివారం ముగిశాయి. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల ముగింపు కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ సిఐటియును రాష్ట్రంలో ఒక బలమైన కార్మిక సంఘంగా విస్తరించడానికి అవకాశాలు ఉన్నాయయన్నారు. అందుకు ప్రతి ఒక్క కార్యకర్త తమ శక్తి మేరకు కృషి చేయాలన్నారు. బలహీనతలను అధిగమించే దిశగా యూనియన్ కార్యకర్తలు, నాయకులు అడుగులు వేయాలన్నారు. ఇటీవల కోల్‌కత్తా నగరంలో జరిగిన సిఐటియు జనరల్ సమా వేశాల్లో మధ్యంతర సమీక్షలు ఏ తరహాలో నిర్వహించాలో సూచించిం దన్నారు. ఆదిశగా అడుగులు వేయాలన్నారు. సిఐటియు 17వ మహాసభలో తీసుకున్న కర్తవ్యాలకు అనుగుణంగా సిఐ టియు నిర్మాణం జరగాలన్నారు. కార్మిక వర్గంలో చైతన్యం కలిగించే దిశగా సిఐటియు అడుగులు వేయాలన్నారు. నూతన ఒరవడితో ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. అందుకు అవసరమైన సమావేశాలు నిర్వహిం చుకో వాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ విధానాల వల్ల కార్మిక వర్గానికి, ప్రజలకు ఎంతటి ప్రమాదం పొంచి ఉందో ప్రజలకు వివరించగల గాలన్నారు. లేబర్ కోడ్ బిల్లులు అమలు చేయాలని చూస్తుందన్నారు. ప్రయివేటీకర ణను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ సంస్థలను ఒకొక్కటిగా కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తుం దన్నారు. మతో న్మాదాన్ని రెచ్చగొడు తుంద న్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో మైనారి టీలపై దాడులు పెరుగుతు న్నాయన్నారు. ఒన్ నేషన్.. ఒన్ ఎలక్షన్ వంటివి అమలు చేయడం వల్ల కలిగే ప్రమాదాన్ని సిఐటియు చర్చావేదికల ద్వారా ప్రజలకు వివరించిం దన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి తగినంత మెజార్టీ లేకపోయినప్పటికీ ఫెడరల్ వ్యవస్థ మీద, సెక్యూలర్ వ్యవస్థలపై దాడులు జరుగుతు న్నాయన్నారు. ఈ ప్రమా దాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో సిఐటియు నిర్వహించాల్సిన భవిష్యత్తు కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన సిఐటియు నాయకులు, ప్రతినిధులు హాజరైయ్యారు.

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు

5న విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగల ధర్నా

ప్రజాశక్తి -నెల్లూరు :సెప్టెంబరు 5న విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్లు, మీటర్ రీడర్స్, పీసురేటులో పనిచేస్తున్న సిబ్బంది, స్టోర్స్ హామాలీస్, బిల్ కలెక్టర్స్, జెన్కో విద్యుత కేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా నిర్వహిస్తున్నట్లు యుఈసిడ బ్ల్యూయు నాయకులు పేర్కొన్నారు. ఆదివారం జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర నాయకులచేతుల మీదుగా ఈ ధర్నాకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. సిఐటియు జాతీయ అధ్యక్షురాలు హేమలత, సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఏవి.నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు, యుఈసిడబ్ల్యూయు గౌరవాధ్యక్షులు సూరిబాబు, రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, రాష్ట్రఆఫీసు బ్యారరెర్స్ ముజ్‌ఫర్,ఉమామహేశ్వరరావు, శ్రీనివాసులు, సుమన్, సిఐటియు నాయకులు సుమన్, లక్ష్మణరావు, నాయక్ , శ్రీనివాసులరెడ్డి సిహెచ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వధువను ఆశీర్వదిస్తున్న బుర్రా మదుసూదన్ యాదవ్

వధువుకు ఆశీర్వాదం

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రం పంచాయతీ జంపాలవారిపాలెం గ్రామంలో వైసిపి నాయకులు మట్టే వేణుగోపాల్ కుమార్తె మేఘన వివాహ వేడుకకు ఆదివారం కందుకూరు నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ హాజర య్యారు. నూతన వధువుని ఆశీర్వదించారు. వైసిపి నెల్లూరు సిటీ ఇన్‌ఛార్జి ఎండి ఖలీల్ అహ్మద్, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు సయ్యద్ హంజా హుస్సేన్,మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కష్ణయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ షేక్ షఫీ, వైసిపి నాయకులు మొహమ్మద్ అలీం ఖిలీజీ , బక్కముంతల ఓంకారం,మట్టే మాల్యాద్రి హాజరయ్యారు.

కార్యకర్తలతో 'బుర్రా' భేటి

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక వైసిపి కార్యాలయంలో కందుకూరు నియోజకవర్గ వైపిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కార్యకర్తలతో సమావేశమయ్యారు. బుధవారం జరిగిన ఈ సమావేశంలో ఆయన దృష్టికి పలువురు కార్యకర్తలు, నాయకులు తమస్యలను తీసుకెళ్లారు. అందరికీ అందుబాటులో ఉంటానని భరోసానిచ్చారు

అన్నదానం మిన్న

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరులోని మిట్టపాలెంలో అంకమ్మ తల్లి దేవాలయం ఆవరణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సుమారు 3వేల మందికిపైగా హాజరై ఆకలి తీర్చుకున్నారు. బోనాలు పండుగ సందర్భంగా కమిటీ నిర్వాహకులు ఉచిత అన్నదానం నిర్వహించారు. వేలాది మంది భక్తులు అంకమ్మ తల్లి దేవాలయానికి హాజరయ్యారు.



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి-కందుకూరు : రౌడీ షీటర్లు సత్‌ప్రవర్తనతో మెలగాలని కందుకూరి సిఐ శ్రీనివాసరావు సూచించారు. కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సిఐ శ్రీనివాసరావు మాట్లాడారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'స్వచ్ఛ కందుకూరు' కోసం ప్రయత్నాలు

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలో పారిశుధ్య పరిస్థితులను చక్కబెట్టడానికి అటు ఎంఎల్ఎ నాగేశ్వరరావు, ఇటు మున్సిపల్ అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈనెల 16న కందుకూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎంఎల్ఎ నాగేశ్వరరావు సభలో మాట్లాడారు. 'స్వచ్ఛ కందుకూరు'కు అందరూ సహకరిం చాలని కోరారు. వ్యాపార సమదాయాల ముందు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేస్తున్నారని దానివల్ల పారిశుధ్య పరిస్థితులు అధ్వానంగా తయారవు తున్నాయని దుకాణాల్లోని చెత్తను మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసిన చెత్తకుండీలో మాత్రమే వేసే విధంగా సహకరించాలని ఎంఎల్ఎ కోరారు. ఆ మరుసటి రోజే మున్సిపల్ కమిషనర్ కెవి కష్ణారెడ్డి పట్టణంలోని వివిధ దుకాణాల వద్ద ఉన్న చెత్తను పరిశీలించారు. చెత్తను రోడ్లపై వేయొద్దని సూచించారు. చికెన్ దుకాణాలను తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ అధికారులు సూచనలు ఎంతవరకు ఫలిస్తాయో కానీ కందుకూరు పట్టణంలో గత కొద్దిరోజులుగా పారిశుధ్య పరిస్థితులు మరింత అద్వానంగా తయారయ్యాయి. మురుగు కాలవలు శుభ్రం చేసి పూడిక మురుగును రోడ్లపైనే వదిలి వేస్తున్నారు. రెండు మూడు రోజులకు కానీ మురుగును ఎత్తటం లేదు. ఇటీవల పట్టణంలోని ప్రధాన మురుగు కాలంలోని పూడికను తొలగించామనిపించారు. అది కూడా అరాకొరగానే జరిగింది. అధికారులు పూడిక తీత పనులు సక్రమంగా పర్యవేక్షించ కపోవడంతో పూర్తిస్థాయిలో మురుగు కాలవల్లోని పూడిక తొలగిం చలేకపోయారనే విమర్శలున్నాయి. పట్టణంలోని మున్సిపల్ చెత్త కుండీల వద్ద చెత్త పేరుకు పోయి ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉంది. గతంలో ఎంచక్కా ఉన్న పారిశుధ్యం కొద్ది నెలలుగా ఇలా మారడానికి అధికారుల పర్యవేక్షణ లోపమే కారణంగా తెలుస్తుంది. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాత్రం చెత్తకుండీల సంఖ్య తక్కువగా ఉందని వాటి సంఖ్యను పెంచి ఇళ్లలోని చెత్తతోపాటు దుకాణాలను చెత్తను వాటిలో వేయించే విధంగా ప్రజలను చైతన్యం చేయడానికి కషి ప్రారంభించారు.

కందుకూరు పట్టణం పారిశుధ్యానికి పెట్టింది పేరుగా ఉంచి రాష్ట్ర జాతీయ స్థాయిలో పారిశుధ్య పరిస్థితుల్లో అవార్డులు కందుకూరు మున్సిపాలిటీకి వచ్చాయి. ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించట్లేదు. అధికారులు దీనిపై ప్రత్యేక దష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

కందుకూరులో అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్యం

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి-నెల్లూరు : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, గత సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను ఇంజనీరింగ్ కార్మికులకు అమలు చేయాలని, సమ్మె కాలపు జీతం ఇవ్వాలని, రాజకీయ కారణాలతో కార్మికులను విధుల నుంచి తొలగింపు సరికాదని, అటువంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు హాజరైన ఆయన ఆదివారం మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నగర కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి జాయింట్ మీటింగు సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇంతవరకు జీతాలు పడకపోవడం దారుణ మన్నారు. సమ్మె కాలపు ఒప్పందాలలో భాగంగా పండగల వెన్స్ వెయ్యి రూపాయలు ఇవ్వాలని జీవో ఇచ్చిన ఇంతవరకు అమలు కాలేదన్నారు. ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలపై వెంటనే జీతాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. గత పది పదిహేను సంవత్సరాల నుండి పని చేస్తున్న మున్సిపల్ కార్మికులను అల్లూరు నగర పంచాయతీలో ఆరుగురు కార్మికులను తొలగించడం సరికాదన్నారు. జిల్లా కార్యదర్శి కే. పెంచల నరసయ్య, నాయకులు ఎం. అశోక్, కామాక్షమ్మ, చెన్నయ్య, బాలు, సీనయ్య, కొండమ్మ, మహేష్, లోకేష్, షబ్బీర్, మరి అన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె ఉమామహేశ్వరరావు

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన దృశ్యం

నిందితులను కఠినంగా శిక్షించాలి

నెల్లూరు : కలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై ఘోర సామూహిక అత్యాచారానికి పాల్పడిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బుజబుజ నెల్లూరు 25 డివిజన్. ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సిఐటియు కమిటీ లు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల తో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం ఈ నిరసన కార్యక్రమం భగత్ సింగ్ కాలనీ సెంటర్ నుండి మిట్టమీద ఆటో స్టాండ్ వరకు నిర్వహించారు. ఈ సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండ ప్రసాద్ , సిఐటియు రోడ్డు మార్జిన్ నాయకులు ఏ మోహన్, శాఖ కార్యదర్శి కష్ణమూర్తి , డివైఎఫ్ఐ అధ్యక్షుడు కార్యదర్శులు యు శ్రీనివాసులు, టి శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఎస్.కె ఫిరోజ్, చక్రి , యాష్, విజయ్ కుమార్, కొండ రవి, అచ్చి తిరుపాల్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

నిరసన తెలుపుతున్న ఎఐవైఎఫ్ నాయకులు

ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో..:

కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో నిందితులను కటినంగా శిక్షించాలని కోరుతూ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో గాంధీబొమ్మ సెంటర్‌లో కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడిచినా దేశంలో ఆడపిల్లలకు రక్షణ లేకపోవడం బాధాకరమన్నారు. వైద్యుల రక్షణకు చట్టం తేవాల్సిన అవసరముందన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా తగు చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షా నవాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, ఏఐవైఎఫ్ నాయకులు సర్దార్, బాదుల్లా, గౌస్ బాషా, రియాజ్, సాబ్బష, రియాజ్, మస్తాన్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

కందుకూరు : కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్ మౌమిత పై అత్యాచారం చేసిన మానవ మగాలను కఠినంగా శిక్షించాలని మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వర్ల దేవదాసు మాదిగ డిమాండ్ చేశారు. దేవదాసు మాదిగ మాట్లాడారు.ఇటువంటి ఘటనలపై ప్రభుత్వాలు ఉదాసీనత ప్రదర్శించకుండా దాడులు అత్యాచారాలు హత్యలు చేసే వారిపై కఠినమైన చట్టాలను అమలు చేయాలని కోరారు.

ఎస్‌టి వర్గీకరణకు కృషి చేయాలి

- ఎపి యానాది గిరిజన ఉద్యోగుల సంఘం డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు : ఎస్‌సి వర్గీకరణతో పాటుగా ఎస్‌టి వర్గీకరణకు కూడా ప్రభుత్వాలు కృషి చేయాలని ఎపి యానాది గిరిజన ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం జిల్లా అధ్యక్షులు బూదూరు కేశవ రామ్ అధ్యక్షతన నెల్లూరు నగరంలోని వెన్నెలగంటి రాఘవయ్య భవన్ ఆవరణంలో జరిగిన ఎపి యానాది గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశంలో నాయకులు మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మలికి చెంచయ్య మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగ యువతకు అనేక పోటీ పరీక్షలకు రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇవ్వాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు చేవూరు సుబ్బారావు, జిల్లా నాయకులు వాసు, యాత్రాసి, మురళీకృష్ణ, శేఖరయ్య, సుధాకర్, సుబ్బయ్య, కల్లూరు ప్రసాద్, మానీకల చంద్రమోహన్, కోవూరు రమేష్, ఆడిపూడి చిట్టిబాబు, చలంచర్ల యోగేశ్వర్, బుట్టల వెంకటేష్, కాళహస్తి రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

పల్లా శ్రీనివాస్‌ను కలిసిన జిల్లా ఉద్యమ నేతలు

ప్రజాశక్తి-ఉదయగిరి : వెనుకబడి ఉన్న ఉదయగిరి ప్రాంతాన్ని జిల్లా ఏర్పాటుకు సహకారం అందించాలని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్‌ను జిల్లా ఉద్యమ నేతలు కోరారు. ఈ సందర్భంగా ఆదివారం టిడిపి సెంట్రల్ కార్యాలయంలో వారిని కలిసి ఆవశ్యకతను వివరించి రిప్రజెంటేషన్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధికి నోచక, వనరుల లేమితో కొట్టుమిట్టాడుతూ జనావాస లేమి ప్రాంతంగా మారుతున్న ఉదయగిరిని, పరిసర నియోజకవర్గాలను కలిపి ప్రత్యేక జిల్లాగా చేయాలని పల్లా శ్రీనివాస యాదవ్‌ను వారు కోరారు. గత ప్రభుత్వపు జిల్లాల విభజనలో మా ప్రాంతానికి అన్యాయం జరిగిందని, తమ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయగిరి, ఆత్మకూరు, కనిగిరి, బద్వేలు, గిద్దలూరు నియోజవర్గాల పరిధిలోని 21 మెట్ట మండలాలు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నాయని విన్నవించారు. మూడు జిల్లాల వాసులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటు ద్వారా రవాణా, మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్య రంగాలు, వ్యవసాయ రంగాలు మెరుగు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పల్లా శ్రీనివాస యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ మీ డిమాండు సహేతుకమే మరియూ న్యాయబద్ధమే జిల్లాలు పెంచే క్రమంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా చర్చిస్తానుమనీ హామీనిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యమ నాయకులు చల్లా ప్రసాద్, ఆనంగి సురేష్ యాదవ్, అన్నంరెడ్డి ఆంజనేయులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-కావలి : కావలి మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి చక్రితో కూడిన కావలి మండల ఆర్య వైశ్య సంఘం నూతన కమిటీ ఆదివారం స్థానిక బృందావనం కాలనీ కల్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి కావలి ఎం.ఎల్.ఎ. కావ్య క్రిష్ణారెడ్డి హాజరయ్యారు. నూతన కమిటీని సత్కరించారు. ఆయన మాట్లాడుతూ కావలి రాజకీయాలకు ఆర్యవైశ్యులు కీర్తి తెచ్చారన్నారు. వాణిజ్యపరంగా కావలిని అభివృద్ధి చేసిన ఘనత ఆర్య వైశ్యుల దన్నారు. నాటి కందుకూరి సత్యం నుంచి, యనాదిశెట్టి నుంచి, ఆలేఖ్య వరకు అందరూ రాజకీయాలకు వన్నె తెచ్చారని తెలిపారు. కావలి పట్టణంలో ఆర్యవైశ్య భవన్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆర్యవైశ్య పేదవారి పెళ్లికి ఆర్థికసాయం అందజేసేలా నూతన కమిటీ చూస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా కావలి ఆర్యవైశ్యులకు నూతన కమిటీ సేవ చేయాలన్నారు. రాజకీయాలకు తావు లేకుండా ఆర్య వైశ్యులకు సేవలు అందించాలని కోరారు. కొత్త కమిటీ అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. ఆర్య వైశ్యుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన ఓపెన్ చెస్ పోటీలు

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని శ్రీ చైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఆదివారం ఎపి చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీపుల్ ఆఫ్ చెస్ సహకారంతో నిర్వహించిన నెల్లూరు ప్రో చెస్ లీగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ప్రథమ బహుమతి. బుచ్చిరెడ్డిపాలెం చెందిన గొడ్డేటి హిమతేజస్విని కైవసం చేసుకోగా, ద్వితీయ బహుమతి నెల్లూరుకు చెందిన మాకం రామలిఖిత్, తృతీయ బహుమతి తమిళనాడుకు చెందిన సురేంద్ర, సతీష్ కైవసం చేసుకున్నారు. బెస్ట్ అన్‌రేటెడ్ విభాగం కింద ప్రథమ బహుమతి నెల్లూరుకు చెందిన కంభం శ్రీ చైతన్య, ద్వితీయ బహుమతి వెంకటగిరి చెందిన విగ్నేష్, తృతీయ బహుమతి కోవూరుకు చెందిన బట్టారం సంజన కైవసం చేసుకున్నారు. బెస్ట్ వెటరన్ క్రీడావిభాగంలో పివి శ్రీనివాసులు కైవసం చేసుకున్నారు. గెలుపొందిన విజేతలకు నగదు ప్రోత్సాహ బహుమతితో పాటు ట్రోఫీలు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.సత్యనారాయణ, ప్రో చెస్ లీగ్ నిర్వాహకులు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సందీప్‌కు సన్మానం

ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంట రైల్వే ఉద్యోగి సందీప్‌తో కలిసి పని చేశామని బిట్రగుంట వర్కర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం బిట్రగుంట వర్కర్స్ అసోసియేషన్ క్రీడామైదానంలో వర్కర్స్ అసోసియేషన్ సభ్యుడు సందీప్‌ను అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. సందీప్ ఏర్పాటు చేసిన క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిట్రగుంట వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సద్దన్ రాజ్, గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు మాట్లాడుతూ బిట్రగుంట వర్కర్స్ అసోసియేషన్ సభ్యునిగా సందీప్ మాతో కలిసి ఉన్నారని, వారికి ఉద్యోగరీత్యా సొంత గ్రామానికి ట్రాన్స్‌ఫర్ కింద వెళ్లడం చాలా బాధాకరంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో వర్కర్స్ అసోసియేషన్ ఫౌండర్ కందుకూరి శ్రీనివాసులు, సత్తార్, రసూల్, శేఖర్, కృష్ణారెడ్డి, జీవన్‌కుమార్, జగ్గిరెడ్డి, ఏసురెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వర్కర్ అసోసియేషన్ సభ్యులు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు, యువకులు పాల్గొన్నారు.

తెలుగుభాషను పటిష్టంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-కావలి : తెలుగు భాషను పాలనాభాషగా పటిష్టంగా అమలు చేయాలని లోకేషన్ ఉద్యమ సంస్థ సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలన కార్యక్రమాలన్నీ తెలుగులోనే నిర్వహించాలన్నారు. ప్రాథమిక విద్యను మాతృభాషలో కనీసం 30శాతం అమలుచేయకుండా అది అభ్యసించాలని ... హెచ్చరించిందన్నారు. జిల్లాలో అధికార భాష శాఖల ఏర్పాటు చేసి, తీసుకొచ్చేందుకు పరిశీలించాలని కోరారు. రచయితలు కవులు కళాకారులు మేధావులు నిరంతరం తెలుగు భాషను వన్నె తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు. వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు వారిని స్ఫూర్తిగా తీసుకొని భాష పరిరక్షణకు రాష్ట్ర తెలుగు అధికార భాషా సంఘం ప్రత్యేకమైన చర్యలు తీసుకొని నిరంతరం కృషి చేయాలని కోరారు.

పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-కావలి : కావలి ఎం.ఎల్.ఎ. దగ్గుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. పలు శుభ కార్యక్రమాలకు హాజరయ్యారు. పట్టణంలోని ముసునూరు అయ్యప్ప స్వామి గుడి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హలో స్పోర్ట్స్ షాపును కావలి ఎంఎల్‌ఎ దగ్గుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని కోరుకున్నారు. పట్టణంలోని మేదర బజార్లో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకట గిఫ్ట్ సెంటర్ అండ్ బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్ధాలను వినియోగదారులకు అందించి అభిమానం చూరగొనాలని, వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని కోరుకున్నారు. పట్టణంలోని తుమ్మలపెంట రోడ్డు హైవే సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ - చాముండేశ్వరి ట్రేడర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పాల్గొన్నారు. నాణ్యమైన సరుకులు అందించాలని, వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని కోరుకున్నారు. పట్టణంలోని వెంగళరావు నగర్‌కు చెందిన కనియంపాటి మాధవరావు - స్వప్న కుమార్తె సౌమ్య గంధపు నలుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. పట్టణంలోని 6వ వార్డు వెంగయ్యగారి పాలెంలో జరిగిన పోలేరమ్మ పొంగళ్ళ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డు నాయకులు జనసేన ప్రసాద్ ఆహ్వానం మేరకు పలు ఇళ్లలో జరిగిన పొంగళ్ళ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పాల్గొన్నారు.

80శాతం రాయితీతో వరివిత్తనాలు

ప్రజాశక్తి-సంగం : తుఫాను కారణంగా నారుమడులు దెబ్బతిన్న రైతులకు 80శాతం రాయితీపై వరివిత్తనాలను వ్యవసాయశాఖ అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఓ శ్రీహరి మాట్లాడుతూ బాధిత రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిఎ గీత, రైతులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో కార్పొరేషన్ అభివృద్ధి

నగర కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజలు, ప్రభుత్వ ప్రతినిధులు, కార్పొరేషన్ సిబ్బంది సంయుక్త సహకారంతో కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసేందుకు తన శక్తి మేర కృషి చేస్తానని కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్నుల వసూళ్ల కోసం రెవెన్యూశాఖకు నిర్ధేశించిన లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్ధేశించి పర్యవేక్షించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. కార్పొరేషన్ అభివృద్ధి వైపు పయనించేందుకు ఏయే చర్యలు తీసుకుంటున్నారో కమిషనర్ మాటల్లోనే..

ప్రశ్న. కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు. అందుకు ప్రణాళికలు ఏవైనా రూపొందించారా, ముఖ్యంగా కార్పొరేషన్ పరిధిలో ఉన్న షాపుల బకాయిలు వసూళ్లకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. నగర పాలక సంస్థకు చెందిన వాణిజ్య అద్దె షాపుల పన్నుల బకాయిల వసూళ్లను వేగవంతం చేశాం. కె.ఎ.సి కాంప్లెక్స్, పప్పుల వీధి కాంప్లెక్స్, జె.వి.ఆర్ కాంప్లెక్స్, ఎన్.సి.బి. కాంప్లెక్స్, సుబేదార్ పేట కాంప్లెక్స్, ఎ.సి. సుబ్బారెడ్డి మొదలగు కాంప్లెక్స్‌లలోని మున్సిపల్ అద్దె షాపుల పన్నుల బాకాయిలను రెవెన్యూ అధికారులు వసూళ్లు చేశారు. డిప్యూటీ కమిషనర్ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు మొండి బకాయిలు ఉన్న 10 షాపులను సీజ్ చేశారు. వివిధ పన్నులకు సంభందించిన బకాయిదారుల నుంచి ఆస్తి పన్ను, కొళాయి పన్ను, డ్రెయినేజీ పన్నులు రూ.69,74,129 నగదు, చెక్కులు, ఆన్‌లైన్ పేమెంట్ విధానాల్లో వసూళ్లు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ఇప్పటివరకు 26శాతం పన్నుల వసూళ్లు మాత్రమే జరిగాయని గుర్తుచేశారు. రెవెన్యూ అధికారులంతా పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని, పన్నులు చెల్లించని కమర్షియల్ భవనాలను గుర్తించేందుకు ప్రతినిత్యం పరిశీలనలు చేయాలని సిబ్బందికి సూచనలు చేశామన్నారు. నగర వ్యాప్తంగా ప్రతీ భవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకు రావాలని, పన్ను వసూళ్లలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్ధేశించాలని అధికారులకు సూచనలు చేశాం.

ప్రశ్న. కార్పొరేషన్‌లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులకు రక్షణ ఉపకరణాలు లేకుండా విధులకు హాజరై అనారోగ్యనికి గురవుతున్నారు. వారి ఆరోగ్య రక్షణకు ఉపకరణాలు అందజేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు తప్పనిసరిగా రక్షణా ఉపకరణాలు ధరించేలా అధికారులు పర్యవేక్షించాలా చర్యలు తీసుకున్నాం. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటైజేషన్ విభాగాల అధికారులు, సచివాలయ కార్యదర్శులతో ఇప్పటికే పలుమార్లు ఈ అంశంపై సమీక్షా సమావేశాన్ని వారంలో ఒక రోజు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం. కార్పొరేషన్ పరిధిలో ప్రతీ డివిజనులో ఉదయం 5 గంటల 30 నిమిషాలకు కార్మికుల మస్టర్ ముగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశాం. పారిశుధ్య కార్మికులకు కేటాయించిన యూనిఫామ్, గ్లౌజ్, అప్రాన్, చెప్పులు, అవసరమైన పనిముట్లను పని ప్రదేశాల్లో తప్పనిసరిగా వినియోగించేలా జాగ్రత్తలు తీసుకున్నాం. కార్పొరేషన్ పరిధిలోని పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ఖాళీ స్థలాలు, ప్లాట్ల యజమానులను సంప్రదించి, వారి ప్రాంగణాలను స్వచ్ఛందంగా పరిశుభ్ర పరుచుకునేలా చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే ఒక్కో ప్రాంతంలోని ఖాళీ స్థలాలను గుర్తించి గ్యాంగ్ వర్క్ ద్వారా జెసిబిల సహాయంతో పారిశుధ్య నిర్వహణ చేస్తున్నాం. ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ప్రథమ ర్యాంకు సాధించేందుకు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో, వీధుల కూడళ్లలో చెత్త వేసే వారిని గుర్తించాలని, చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించేలా వారికి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశాం. నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ విభాగానికి అవసరమైన సమాచారాన్ని అందించి తోడ్పడాలని సిబ్బందిని కోరామన్నారు. నగరపాలక సంస్థ చెత్త తరలింపు వాహనాలకు సమయానుకూలంగా మరమ్మత్తులు చేయించడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి చర్యలను క్రమం తప్పకుండా చేపట్టాలని, వెహికల్ షెడ్‌ను పరిశుభ్రంగా ఉంచుకునేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచనలు చేశామన్నారు.

ప్రశ్న. కార్పొరేషన్ పరిధిలో ప్లాస్టిక్ వినియోగం అధికమైపోయింది. దాని వల్ల పర్యావరణం పూర్తిగా దెబ్బతినడమే కాకుండా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. ఈ నేపథ్యంలో ప్లాసిక్ట విక్రయాలను నిషేధించేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ధేశించిన నిషేధిత కాలుష్య కారక ప్రమాణాలను నగర పాలక సంస్థ పరిధిలో కఠినంగా అమలు చేయాలని ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ చైతన్యకి సూచనలు చేశాం. అందులో భాగంగా నగర వ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై చట్టపరమైన చర్యలు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య తీసుకుంటున్నారన్నారు. డాక్టర్ ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై స్థానిక స్టోన్‌హౌస్ పేట, పప్పుల వీధి, రేబాలవారి వీధి ప్రాంతాల్లోని పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారన్నారు. ఈ సందర్భంగా వివిధ దుకాణాల నుంచి 200కేజీల నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని దుకాణాల నిర్వాహకులను హెచ్చరించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై దాడులు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలపై సమీప సచివాలయం లేదా కార్పొరేషన్‌లో సమాచారం అందజేయాలని, సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కాలుష్యకారకమైన ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతిఒక్క వినియోగదారుడూ బాధ్యతగా వ్యవహరిస్తూ, వస్తువులను తెచ్చుకునేందుకు తమవెంట జౌళి, నార, గుడ్డ సంచులను మాత్రమే ఉంచుకోవాలని కోరారు.

మంత్రికి సమస్యలను వివరిస్తున్న నాయకులు

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు సిఐటియు నాయకుల వినతి

ప్రజాశక్తి-నెల్లూరు

మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న 13 రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు ఆ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశా లకు హాజరైయ్యేందుకు నగరానికి విచ్చేసిన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకోని మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ కార్మికులకు పారిశుధ్య కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జీతాలు చెల్లించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బకాయి జీతాలు చెల్లించాలని, సమ్మె కాలపు పెండింగ్ జిఒలను జారీ చేయాలని, కోవిడ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీతాలు పెంచి చెల్లించాలని, క్లాప్ డ్రైవర్లకు రూ.24,500 జీతం చెల్లించాలి, ప్రతినెలా జీతాలు చెల్లించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బకాయి జీతాలు చెల్లించేందుకు కృషి చేస్తామని, రాష్ట్రంలో అధికారుల బదిలీలు జరగుతు న్నందున ఇతర సమస్యలు పరిష్కారానికి కొంత సమయం కావాలని, సెప్టెంబర్ 30న జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగభూషణ, కె.ఉమా మహేశ్వర రావు, ఉపాధ్యక్షులు బి.సోమయ్య, టి.నూకరాజు, కార్యదర్శులు కె.పెంచలనర్సయ్య, ఉరుకూటి రాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

'శ్రీసూర్య' గోల్డ్ షోరూమ్ ప్రారంభం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న హీరోయిన్ నేహాశెట్టి

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు మాగుంట లేఅవుట్‌లో ఘనంగా శ్రీ సూర్య జ్యూయలరీ షోరూమ్‌ను ఆదివారం డీజేటిల్లు సినిమా ఫేమ్ నేహాశెట్టి ఘనంగా ప్రారంభించారు. అనంతరం నేహాశెట్టి మాట్లాడుతూ జ్యూయలరీ రంగంలో 40యేళ్ల అనుభవంతో ప్రారంభించిన శ్రీ సూర్య జ్యూయలరీ అధినేతలు గుర్రం రవికుమార్, సూర్య, డాక్టర్ సుజిత అభినందించారు. అలాగే సూర్య జ్యూయలరీ రకరకాల వెరైటీలు ఆభరణాలు అందమైన డిజైన్లతో ఉన్నాయని వీటిని నెల్లూరు జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నేహాశెట్టి తెలిపారు. సూర్య జ్యూయలరీ అధినేతలు మాట్లాడుతూ గత 40 యేళ్లుగా జ్యూయలరీలో అనుభవంతో షోరూమ్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా గ్రాముకు రూ.200, అలాగే డైమండ్‌లో 10శాతం తగ్గింపు అందించామని తెలిపారు. అలాగే నెల్లూరు జిల్లా ప్రజలందరూ మా షోరూముకు విచ్చేసి బెస్ట్ ఆఫర్స్, బెస్ట్ క్వాలిటీతో అందజేస్తున్న ఆభరణాలను కొనుగోలు చేయాలని కోరుతున్నామన్నారు.

వీల్‌చైర్ వితరణ

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆదివారం దాత భానుకుమార్ సహకారంతో ఇందిరానగర్లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన పి. హర్షవర్ధన్‌కు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర వీల్‌చైర్‌ని అందజేశారు. కార్యక్రమంలో హర్షవర్ధిన్ అమ్మమ్మ, పిన్నమ్మ హరిప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ పిన్నమ్మ మాట్లాడుతూ హర్షవర్ధన్ ఇప్పుడు ఒకటో తరగతి చదువుతున్నాడని, కాళ్ళల్లో శక్తి లేక నడవలేక దోగాడుతూ ఉన్నాడని తెలిపారు. బడికి మోసుకోని తీసుకొని వెళ్ళలేక సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర సాయం అడిగామని తెలిపారు. అడిగిన వెంటనే హర్షవర్ధన్‌కు వీల్ చైర్ అందజేయడంపై సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. వీల్‌చైర్‌ను డొనేట్ చేసిన దాతకు కృతజ్ఞతలు తెలిపారు. సంయుక్త సేవాసంస్థకు రుణపడి ఉంటామని తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ హర్షవర్ధన్ గురించి దాత భాను కుమార్‌కు తెలియజేసిన వెంటనే స్పందించి, వీల్‌చైర్‌ని డొనేట్ చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. హర్షవర్ధిన్‌కు ఆరు నెలల పాటు ఫిజియోథెరపీ చికిత్స చేయించినా కూడా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు.

వరికుంటపాడులో చోరీ యత్నాలు

- ద్విచక్ర వాహనం తగలబెట్టిన దుండుగలు
- సిసి కెమెరాల్లో రికార్డైన దృశ్యాలు

ప్రజాశక్తి - వరికుంటపాడు

వరికుంట పాడు మండలంలో దుండగులు బీభత్సం సృష్టిస్తున్నారు. అర్ధరాత్రి సమయాల్లో దుండగులు చోరీలకు పాల్పడి ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు. మండలంలోని కాకుళ్ళవారిపల్లి సమీపంలో అంకాళమ్మ గుడి వద్ద ఉన్న సందిరెడ్డి మాధవ్‌కు చెందిన ద్విచక్ర వాహనాన్ని తగలబెట్టారు. రామాపురం కాకొల్లవారి పల్లి మధ్యలో జాతీయ రహదారి పక్కనే ఉన్న కాకర్ల మాలకొండరాయుడుకు చెందిన దుకాణం షెటర్ పగలగొట్టి లోనికి ప్రవేశించేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. రాడ్డుతో పగలగొట్టే ప్రయత్నం చేస్తుండగా అలికిడి కావడంతో పరుగులు తీస్తున్నట్లు తెలుస్తుంది. ఆ దృశ్యాలన్నీ సిసి కెమెరాలో నమోదయ్యాయి. బాధితులు సిసి ఫుటేజీ ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

'ఇంటింటికి కొళాయి' సర్వే వేగవంతం

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలం లోని ప్రతి పంచాయతీలో ఇంటింటి కొళాయి సర్వేను సిబ్బంది పకడ్బంధీగా నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని 17 పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పల్స్ సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి తిరుగుతూ పంచాయతీ కొళాయి ఉందా లేదా ఉంటే నీళ్లు వస్తున్నాయా లేదా కొళాయి లేకుంటే ప్రత్యామ్నా యంగా ఏ విధంగా నీటి సరఫరా అవుతుందన్న వివరాలను ఆర్ డబ్ల్యుఎస్ పల్స్ సర్వే యాప్ ద్వారా వివరాలను నమోదు చేసుకున్నారు. మండల ఉన్నతి అధికారుల ఆదేశాల మేరకు ఈ సర్వే చేపడుతున్నట్లు వారు తెలిపారు.

చిన్నారిపై కుక్కలు దాడి

ప్రజాశక్తి-ఉదయగిరి

యర్రబల్లి గడ్డ కాశీనాయన సెంటర్ అర్చన అనే చిన్నారిపై వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి గాయ పరచడంతో పది పంటి గాయాలతో చిన్నారి తల్లాడిల్లింది. ఆదివారం మండల పరిధిలోని కుర్రపల్లి కాశీనాయన సెంటర్ వద్ద గత కొద్ది రోజులుగా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దాంతో సచివాలయ లబ్ధిదారులు గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు విద్యార్థులు స్థానికులు బెంబేలెత్తుతు న్నారు. ఈ ఊర కుక్కలతో బస్సు దిగి గ్రామాలకు వెళ్లే ప్రయాణికులపై ద్విచక్ర వాహనాదారులపై వెళ్లే వారిని వెంబడించి తరచూ దాడులకు తెగపడి తిరుగుతున్నాయని స్థానికులు ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆదివారం ఈర్ల అర్చన తల్లి ఆదిలక్ష్మి దినసరి ఇటుక బట్టీల వద్ద కూలీ ఒక్కసారిగా మూడు వీధి కుక్కలు దాడి చేయడంతో పది పంటి గాయాల య్యాయి. స్థానికులు హుటా హుటిన బాలికను ఉదయగిరి వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. గత కొద్దిరోజుల్లో గ్రామంలో ఓ వృద్ధుడిని పలువురిపై దాడి చేసినట్లు గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వీధికుక్కల నుండి చిన్నారులను విద్యార్థులను గ్రామాల ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

హత్యాచార నిందితులను శిక్షించాలి

- జెవివి ఆధ్వర్యంలో వైద్యులు, ప్రముఖులు ర్యాలీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, ప్రముఖులు

కోల్‌కత్తాలో వైద్యురాలిని అత్యాచారం చేసి హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని జన విజ్ఞాన వేదిక నాయకులు, వైద్యులు, పట్టణ ప్రముఖులు డిమాండ్ చేశారు. వైద్యురాలి హత్యకు నిరసనగా ఆదివారం సాయంత్రం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఎల్ఐసి కార్యాలయం నుండి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడేందుకు నిరంతరం పాటుపడే వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని, దానిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలవాలని, దోషులను వెంటనే శిక్షించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక నాయకులు, పట్టణంలోని వైద్యసిబ్బంది, అన్ని ప్రజాసంఘాల నాయకులు భారీగా పాల్గొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ ఆస్మా, ఎస్‌విపి వైద్యులు డాక్టర్ కుమార్, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, ప్రజాసంఘాల నాయకులు శివప్రసాద్, లక్కు ప్రసాద్, ఆత్మకూరు నాగయ్య, హరికృష్ణ, వాగల శ్రీహరి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మురళి, శివ అంగన్‌వాడీ కార్యకర్తలు రాధా, రమణమ్మ, ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి నారాయణ

విలువిద్యకు మంత్రి ప్రోత్సాహం

ప్రజాశక్తి-నెల్లూరు

అనంతపురం జిల్లాకు చెందిన మున్సిపల్ కార్మికుడు, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణ కుమార్తె షణ్ముక ఆర్చరీలో ప్రావీణ్యం సంపాదించడానికి గత రెండు సంవత్సరాలుగా కృషి చేస్తుంది. 2023లో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో సెలక్షన్స్‌లో పాల్గొంది. ప్రస్తుతం అనంతపురంలో శిక్షణ పొందుతున్నది. శనివారం రాత్రి మున్సిపల్ మంత్రిని మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం కలిసిన సమయంలో అక్కడే ఉన్న షణ్ముఖను మంత్రి నారాయణ ఆప్యాయంగా పలకరించడంతో పాటు చదువు ఇతర అభిరుచుల గురించి అడిగిన తెలుసుకున్నారు. ఆ సమయంలో షణ్ముఖ తాను ఆర్చరీలో జాతీయ స్థాయిలో సెలెక్ట్ కావడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలియజేసింది. రెండు సంవత్సరాల పాటు శిక్షణ తీసుకొనేందుకు అవసరమయ్యే రూ.25వేలు వితరణగా అందజేస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ రాష్ట్ర నాయకత్వం కె.ఉమా మహేశ్వరరావు కె.నాగభూషణ బిసోమయ్య నూకరాజు ఊరుకూటి రాజు, పెంచల నరసయ్య తదితరులు మంత్రికి అభినందనలు తెలిపారు.

వాతావరణంలో మార్పులతో పంటపై ప్రభావం

ప్రజాశక్తి-సంగం : వాతావరణంలో వచ్చే మార్పులు పంటలపై ప్రభావం చూపుతాయని జిల్లా వనరుల కేంద్ర ఎడిఎ మారుతీదేవి తెలిపారు. మండలంలోని సంఘం, తరుణవాయ, వంగళ్ళ గ్రామాలోని రైతులకు సాగుల వైవిధ్యంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతివృష్టి అనావృష్టి పరిస్థితుల వల్ల పంటలకు తెగుళ్లు ఎక్కువగా సోకే ప్రమాదం ఉందన్నారు. విచక్షణ రహిత రసాయన మందులు వాడటం వల్ల వాతావరణం ఏర్పడతాయని తెలిపారు. అంతర పంటసాగు, సేంద్రియ సమతుల ఎరువుల వాడకం, సమగ్ర సస్రక్షణ రైతులు చర్యలను పాటించాలన్నారు. సుస్థిర ఆదాయం పొందే వరకు మిశ్రమ వ్యవసాయం, ఉద్యాన పంటల సాగు, పశుగ్రాసాలు పెరటి కూరగాయల సాగు, కోళ్ల పెంపకం చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఎఒ శైలజ, వ్యవసాయ అధికారి శ్రీహరి, విఎఎ శిరీష, ప్రనుష, కళ్యాణి, గీత, విజయ, రైతులు పాల్గొన్నారు.

నేడు సోమశిలకు ముఖ్యమంత్రి రాక

ప్రజాశక్తి-అనంతసాగరం : సోమశిల ప్రాజెక్ట్‌ను పరిశీలించేందుకు సిఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం మధ్యాహ్నం 2గంటలకు రానున్న సందర్భంగా ఆదివారం కలెక్టర్ ఆనంద్, ఎస్‌పి క్రిష్ణకాంత్ ఏర్పాట్లను పరిశీలించారు. ఆత్మకూరు నియోజక వర్గంలోని మండలాల నాయకులు కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరు కావాలని కోరారు.

విద్యుత్ షాక్‌తో మేక మృతి

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని ఆర్లపడియ పంచాయతీ కోటాయపల్లి గ్రామంలోని విద్యుత్ ట్రాన్సారం వద్ద ఆదివారం విద్యుత్ షాక్ తగిలి మేక మృతి చెందింది. గ్రామానికి విద్యుత్ అవసరాల నిమిత్తం ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్ నేలకు సమీపంలోనే ఉండడంతో అటువైపుగా మేతకు వెళ్లిన మూగ జీవాలు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందుతున్నాయి. ఈ విషయంపై గ్రామస్తులు ట్రాన్స్‌ఫారంను ఎత్తులో ఏర్పాటు చేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు విన్నవించిన పట్టించుకోవటం లేదన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి మూగజీవాల మృత్యువాత పడకుండా ఇలాంటి మరణాలు పునరావృత్తం కాకుండా కాపాడాలన్నారు.

బియ్యం, నగదు వితరణ

ప్రజాశక్తి-కావలి

హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కావలి పట్టణ వాయు నందన ప్రెస్‌వీధిలో నివాసముంటున్న నిరు పేద దివ్యంగురాలు మీసాల.వెంకట రమణమ్మకు 25కేజీల రైస్‌బ్యాగ్‌తో పాటు కొంతనగదును హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్.ఘనీబాషా అందజేశారు. ఈ సందర్భంగా ఘనీబాషా మాట్లాడుతూ దాత కావలి పట్టణానికి చెందిన వై.పద్మజ కుమారుడు షర్విల్ జగత్ పుట్టిన రోజు సందర్భంగా ఎటువంటి హంగులకు, ఆర్భాటాలకు వెళ్లకుండా నిరుపేదకు సాయం అందించడం ఎంతో అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. హ్యాపీ సేవాసంస్థ ద్వారా షర్విల్ జగత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ ఉపాధ్యక్షులు విజయ్.దేవరకొండ, టి.శ్రీనివాసులు, సయ్యద్. నౌషాద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

చెంచలబాబుకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

చెంచురామయ్య నగర్‌లోని చెంచలబాబు యాదవ్ అతిథి గృహంలో నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్‌లు బి.భాస్కర్ రెడ్డి, బాలవెంకయ్య యాదవ్, మధు యాదవ్, కాలేషాలు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ విద్యా కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన వారు బాధ్యతగా పనిచేయాలని పాఠశాలలలో విద్యార్థులకు సరైన బోధన సౌకర్యాలు కల్పించాలని విద్యార్థుల క్రమశిక్షణకు కృషి చేయాలని మంచి ఉత్తీర్ణత శాతం వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విద్యా కమిటీల చైర్మన్‌లను అందరూ బాధ్యతగా పనిచేయాలని ఈ ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న మాజీ కన్వీనర్ బొజ్జ నరసింహులు, నల్లిపోగు రాజా, రమణారెడ్డి, రమణయ్య యాదవ్, అంబటి మస్తాన్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MOHAMMED FAZULUNNISA** (Old Name), Resident at D.No. 7/1/847, Isuka Donka, Ranga nayakula Peta, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **MOHAMMAD FAZLUNNISA** (New Name) W/o. MOHAMMAD SULTAN BASHA.

CHANGE OF NAME

I, **MOHAMMED SULTAN BASHA** (Old Name), Resident at D.No.7/1/847, Isuka Donka, Ranganayakula Peta, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **MOHAMMAD SULTAN BASHA** (New Name) S/o.KUHDDUS.